

## ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించండి

6 లో

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 07, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రజలకే నా జీవితం అంకితం...

- ఎంపీ అభ్యర్థి నామ
- అజాత శత్రువు నామ...
- జడ్పీ చైర్మన్ కమల్ రాజు
- ముదిగొండ రోడ్డు షోకు విశేష స్పందన





**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి:** కార్యకర్తలే దిశా నిర్దేశకులు... వారి ఆశీస్సులు..ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అద్భుత విజయంతో చరిత్ర తిరగ రాయబోతున్నామని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముదిగొండ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నామ గారు మిగతా 2లో..



### బీజేపీ,బిఆర్ఎస్

## రాష్ట్రానికి చేసిందేమీ లేదు

- చింతకాని రోడ్ షోలో మంత్రి పొంగులేటి
- దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: భట్టి

**చింతకాని కెరటం న్యూస్:** పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం చింతకానిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను మిగతా 2లో..

## నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక...!



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఈ నెల 7వ తేదీన మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# పాల్వంచలో బీజేపీ భారీ ప్రదర్శన





**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నుండి నటరాజ్ సెంటర్, మార్కెట్ వరకు జరిగిన ప్రచారంలో పాల్గొని మండలంలోని ప్రజలను కలిసి ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. మార్కెట్ ఏరియా లో విధివిదినా తిరిగి, చిరు వ్యాపారులను కలిసి బీజేపీ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, మిగతా పార్టీ నాయకులు గెలిస్తే కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలు మీకు అందించడానికి నిర్లక్ష్యం వహిస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ కుటుంబాలకు మాత్రమే లబ్ది చేకూర్చుకునేలా మిగతా 2లో..

# ప్రజలకే నా జీవితం అంకితం...

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మ రథం పట్టి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు... వారి సేవకే నా జీవితం అంకితం...25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నా... వారి మధ్యలో ఉంటూ వారి సేవే పరమావధిగా పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు.తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నానని, అలాగే తనను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ జిల్లా రైతు బిడ్డను... పిలిస్తే పలుకుతాను...24 గంటలు నా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా, జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. రైతు కు అండగా ఉండి,కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పోరాడి, తిప్పి కొట్టానని చెప్పారు.తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఓటు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ వారిని ప్రజలు హామీల పై నిలదీయాలని, ఎందుకు మోసం చేశారో చెప్పాలని గర్జించాలని నామ అన్నారు.ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామ అని, ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, దుర్గ, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ,బిఆర్ఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

(మొదటిపేజీ తరువాయి..)

ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారం లో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.




**మాది పేదల ప్రభుత్వం: భట్టి**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలన లో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నా రని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఒకప్పుడు జొన్న చెలతో.. బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్య శ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయకులు రాయల నాగేశ్వరరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో చేరిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు కరివేద సుధాకర్

- **కరివేద సుధాకర్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్లు భట్టి విక్రమార్క**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** టిఆర్ఎస్ జిల్లా నాయకులు కరివేద సుధాకర్ ఈరోజు బోనకల్లు మండలం రాయన్నపేట లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోనకల్లు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కరివేద సుధాకర్ తొలుత సిపిఎం పార్టీలో పనిచేశారు ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కరివేద సుధాకర్ ఏ పార్టీలో పనిచేసినా ఆ పార్టీ గెలుపు కోసం కమిట్మెంట్తో పని చేస్తారు. కరివేద సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరటం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాల్వంచలో బీజేపీ భారీ ప్రదర్శన

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ సర్కార్ మాత్రం భవిష్యత్తు తరాల బాగు కోసం పనిచేస్తుందని అన్నారు.తన కంఠం లో ప్రాణం ఉండగా రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ లు మార్చనని నరేంద్రమోదీ చెప్తున్నారని కూటమి నాయకుల మాయ మాటలు నమ్మొద్దన్నారు. ఇతర పార్టీలు, ఎన్ని కూటములు వచ్చిన కేంద్రంలో నరేంద్రమోదీ గారు మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్నారని తెలిపారు.

# మధిర బిఆర్ఎస్‌కు షాక్

- **మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ తో సహా 5 గురు కౌన్సిలర్లు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక.**
- **వీరితోపాటు పలువురు ప్రముఖుల చేరికలు**





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిరలో బి.ఆర్.ఎస్ కు సోమవారం గట్టి షాక్ తగిలింది. మధిర మున్సిపాలిటీకి చెందిన వైస్ చైర్మన్ శ్రీ శీలం విద్యాలత వెంకటరెడ్డి తోపాటు పలు వార్డు కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత, ధీరావత్ మాధవి, మేడికొండ కళ్యాణి కిరణ్, గద్దల మాధురి లతో సహా పలువురు ప్రముఖులు బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలో సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వయంగా మల్లు భట్టి విక్రమార్క వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వీరితోపాటు ప్రముఖ బి.ఆర్.ఎస్ నాయకులు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుకు నమ్మిన బంటుగా ఉన్న కరివేద సుధాకర్, మేడికొండ కిరణ్,గద్దల నాని గూడెల్లి నాగరాజులతో పాటుగా చాలామంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీనితో మధిర బి.ఆర్.ఎస్ పార్టీకి పెద్ద దెబ్బ తగిలింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు ఐదు నెలల లోనే కొన్ని పథకాలు అందాయని,అవి పేద ప్రజలకు అందాయని, ఫ్రీ కరంటూ, ఫ్రీ బస్సు, 500 రూ.గ్యాస్ బండ లతోపాటు అన్ని హామీలను అమలు చేయనున్న దృష్ట్యా మరియు మల్లు భట్టి విక్రమార్క మధిరను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే సత్తా ఉన్నదని, అందుకే ఆయనకు వెన్నుదన్నుగా నిలవడానికి ఆ పార్టీలోకి వెళ్లినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ రఘురామిరెడ్డి విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## చదువు ఎవరి సొత్తు కాదు చదువుకి మించిన ఆస్తి లేదు.

- చదువుకి కొలమానం ర్యాంకులు, మార్కులు కాదు
- మడుపల్లి సివిఆర్ ఎడ్యుకేషనల్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** చదువును మించిన ఆస్తి లేదని చదువులో పేద,ధనిక అనే తేడా ఉండదని ఈ రోజుల్లో ఎవరైనా ఐఏఎస్లు ఐపీఎస్లు కావచ్చు అని మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ అన్నారు మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు, మధిరలో ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం సివిఆర్ ఎడ్యుకేషనల్ అవార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, సివిఆర్ ఎడ్యుకేషనల్ అవార్డుల చైర్మన్ చెరుకూరు వెంకటేశ్వరరావు, సివిఆర్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ నర్సింగ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చెరుకూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో చదువు ప్రాముఖ్యత పెరిగిందని విద్యార్థులు విస్తృతంగా పోటీ పడుతున్నారని, కానీ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రత్యేక సహాయాలు అందించాలని ఆయన కోరారు. అందరికీ సమానమైనది విద్య మాత్రమేనని ఈ విద్యలో విద్యార్థులు ఎంత దూరం వరకైనా వెళ్లి ఈనాడు వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్నారని అన్నారు.కష్టపడే విద్యార్థులకు వివిధ రకాల ప్రోత్సాహకాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరావు, జాషువా పాల్గొన్నారు.

## పోచారం విద్యుత్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్. ఈ .జె నరేష్..





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :**గార్ల మండలంలోని పోచారం గ్రామపంచాయతీ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ను సోమవారం ఎస్. ఈ. జె. నరేష్ తనిఖీలు నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఈదురుగాలులకు విరిగిన కరెంటు స్తంభాలకు వెంటనే మరమ్మత్తులు చేయాలని మండలంలోని అన్ని గ్రామాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గార్ల మండల విద్యుత్ ఏ.ఈ మహేంద్ర బాబు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు..

# కేసీఆర్ తప్పిదాలతోనే నేడు నీటి కష్టాలు

- గత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా తీరు మారలే..
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- బీఆర్ఎస్, బీజేపీ లకు ఈసారి బుద్ధి చెప్పాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. ముమ్మర ప్రచారం







**చింతకాని/ముదిగొండ, కెరటం న్యూస్:** నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పిదాలతోనే నేడు సామాన్య ప్రజలు, రైతులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మధిర నియోజకవర్గం లోని చింతకాని, ముదిగొండ మండల కేంద్రాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని ఆయన అంటున్నారని.. రైతులకు ఇబ్బంది వచ్చింది అని కేసీఆర్ దుష్ప్రచారం చేయిస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కట్టిన కాళేశ్వరం కుంగి పోయి నీళ్ళన్నీ కిందకు పోయాయనీ తెలిపారు. 39 వేల కోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ చేపట్టారని, నీటి నిల్వ కు భిన్నంగా పనులు జరిగి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి నీళ్లు రాకుండా చేసింది కేసీఆర్ కదా అని ప్రశ్నించారు. తెలంగాణా లో మంచినీరు, కరెంటు, రైతు రుణమాఫీ ఇవ్వాలనేది తమ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.

**మోదీకి విదేశాలు తప్ప ప్రజలు అక్కర్లేదు..**

గడిచిన పది సంవత్సరాల్లో దేశాన్ని పాలించిన ప్రధాని మోదీ తరచూ విదేశాలు తిరిగి ప్రజల కష్టాలు మర్చిపోయారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చింది ఏమీలేదనీ తెలిపారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్రం ఏ ఒక్కటీ నెరవేర్చలేదనీ అన్నారు. కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీపై ఆయన అవాకులు చెవాకులు పేలుతున్నారనీ.. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ మూడోసారి ప్రధానమంత్రి కావాలని ఉవ్విళ్లూరుతున్నాడనీ, ప్రజలు అలా జరగబోనివ్వరని తెలిపారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**మా ప్రాజెక్టులతోనే కేసీఆర్ కరెంట్ ఇచ్చాడు..: భట్టి**

కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు ఉండదని చెపుతున్నారనీ, కేసీఆర్ పదేళ్లు పాలన చేసినప్పుడు కూడా ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టు లతోనే కరెంటు ఇచ్చాడని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్ర సంపద ప్రజలకే పంచాలని ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల అనంతరం ఇందిరమ్మ ఇళ్ల కోసం నిధులు మంజూరు చేస్తాం అని ప్రకటించారు. బీజేపీ, బీఆర్ ఎస్ కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అందరూ.. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ, సీపీఎం రాష్ట్ర నేతలు బాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గార్లలో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం...





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ సూచనల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం గార్ల పట్టణంలో మండలంలోని మద్దివంచ, రాంపురం, సీతంపేట, చిన్న కిష్టపురం, కొట్యానాయక్ తండాలో మరియు మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని గత ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రజల నుండి భారీ స్పందన లభించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గార్ల పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, బిఆర్ఎస్ మండల నాయకులు రెడ్డిమల్ల ఉమేష్, తాళ్లూరి శ్రీనివాస్,కట్టా రమేష్, రవీందర్ ప్రకాష్ ప్రభాకర్ వెంకట్, పాషా, శ్రీరామ్ విజయ్ కుమార్, బైరోజు శ్రీనివాస్, మందుల వెంకటరమణ, తోకల సురేష్, శ్రీనివాస్, గంగావత్ అశోక్, భూక్య పవన్, చరణ్, గండు బిక్షపతి, బానోత్ ఈర్య, కొమ్ము విజయ్ బుడిగ వెంకటేశ్వరరావు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు...

# పంట అవశేషాలు కాల్చకండి, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర మండల పరిధిలో సోమవారం రొంపిమల్ల , రాయపట్నం, సిరిపురం, మడుపల్లి, మాటూరు గ్రామాలలో మొక్కజొన్న, వరి పంట కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా కలిగే ఉపయోగాలు రైతులకు క్షేత్ర స్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఏ.ఈ ఓ.లు తెలియజేసారు. మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయి. ముఖ్యంగా ఎండ కాలంలో అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోపగడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయి. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయి. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముంది. పంట అవశేషాలు నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశమున్నది. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 శాతం నత్రజని(యూరియా), 4శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మధాతువులు పంటకు మేలు చేకూర్చుతాయి. నేలలో కరుగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. నీటి నిల్వ పెరుగుతుంది. మల్చర్ పరికరం కొయ్యకాళ్ల గడ్డిని చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి నేలపై సమాంతరంగా పరుస్తుంది. దీన్ని నీటి తడి పెట్టి అలాగే వారం, పది రోజుల పాటు మురగనివ్వాలి. తరువాత దున్నితే ముక్కలుగా మారిన గడ్డి నేలలో కలిసిపోతుంది. దీంతో నేలలో తేమ శాతం పెరుగుతుంది. నేల సారవంతం అవుతుంది. నీటి కోతను తగ్గించుకోవచ్చు అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓలు వంశీ కృష్ణ, రవితేజ, సిందూర్, అమృత, శిరీష, నికిత మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** 9, 10 వార్డులలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్, టిడిపి నాయకులు ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్, టిడిపి పార్టీ నాయకులు కోరారు. ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డులలో ఇంటింటి ప్రచార నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని గెలిపించి భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని ఆ దిశగా ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలుకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ప్రచార నిర్వహించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, చెరుకూరి నాగార్జున, కటికల సీతారామరెడ్డి , సునీల్, టిడిపి నాయకులు రామకోటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులందరికీ అండగా ఉంటాం

- **రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ..మహిళా కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి పొంగులేటి**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ నా అక్క చెల్లెళ్ల కోసం అందజేస్తున్నామని అన్నారు. బీజేపీ మతం, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు. రాముడి పేరిట రాజకీయాలు మొదలెట్టిందని తెలిపారు.

**రాజ్యాంగం మనకు పవిత్ర గ్రంథం..**

మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుటిలయత్నం చేస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ముస్లిం, హిందూ, క్రైస్తవులకు మూడు పవిత్ర గ్రంథాలు ఉన్నట్లుగానే భారత ప్రజలందరికీ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథంగా ఉందని అన్నారు. మళ్లీ గనక బీజేపీ ప్రభుత్వం వస్తే.. నియంత పాలన ఉంటుందని అన్నారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి.. ఇక్కడ రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అలాగే.. భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ఎంపికలో మన రఘురాం రెడ్డి పాత్ర ఉండేలా విజయం అందించాలని కోరారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నా తొలి ఓటు రైతు బిడ్డ నామాకే...

- **రాజకీయాల్లో నామ లాంటి నాయకుడు ఉండాలి**
- **సత్తా ఉన్న నాయకుడు నామ**
- **లా విద్యార్థి సాయి నిఖిల మనోగతం**



**ఖమ్మం, మే 06,కెరటం న్యూస్:** ప్రజా నాయకులు... ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత... రైతుబిడ్డ... ఎంపీ నామ నాగేశ్వరరావు కే తన తొలి ఓటు వేసి తన మద్దతు తెలియజేస్తానని.. న్యాయవాద విద్యార్థి తోటకూరి సాయి నిఖిల అన్నారు. తొలిసారి ఓటు వేసే అవకాశం దక్కించు కున్న లా స్టూడెంట్ సాయి నిఖిల సోమవారం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును ఆయన స్వగృహంలో కలిసి ఆయనకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. రాజకీ యాలలో నామ లాంటి వ్యక్తి ఉండాలని అమె అన్నారు. మూడోసారి పార్లమెంట్ లో నామ అడుగు పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అందుకోసమే టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు తన మద్దతు తెలియ జేస్తున్నానని ఆమె తెలిపారు. తెలంగాణా ప్రయోజనాలు, ఖమ్మం జిల్లా ప్రయోజనాలు నెరవేర్చడంలో నామ కృషి అనిర్వచనీయమైందన్నారు. జిల్లా సమస్యలపై పార్లమెంట్ లో మాట్లాడే ధైర్యం, సత్తా ఉన్న నాయకుడు నామ అని అన్నారు. నామ లాంటి ఉత్తమ పార్లమెంటేరి యన్ పార్లమెంట్ లో ఉంటేనే జిల్లా ప్రజలకు గౌరవమని చెప్పారు. నామతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొ న్నారు.ఈ సందర్భంగా శాలువాతో నామను సన్మానించి, అభిమానం చాటుకున్నారు సాయి నిఖిల... ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గొల్లపూడి రామారావు,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మా మామగారు మాటిచ్చారంటే.. శాసనమే

- **సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మా మామయ్య రఘురాం రెడ్డి చాలా పట్టుదల గలవారు. ఏదైనా పని మొదలుపెట్టారంటే.. 100శాతం దానిని పూర్తి చేస్తారు. ఆయన మాటిచ్చారంటే అది..కచ్చితంగా అవుతుంది" అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పెద్దకోడలు, సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత అన్నారు. సోమవారం నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెన్సీ అసోసియేషన్ సమావేశానికి హాజరై.. మాట్లాడారు. నిత్యం ప్రజా సేవ చేయాలని మామగారు ఆలోచిస్తున్నారని.. అందరూ ఓటు వేసి మెజారిటీ అందించాలని కోరారు.

## పాన్ కడతా.. వ్యూహాలను తిప్పి కొడతా



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తమలపాకు చేతపట్టి.. చక్కగా చివరలు కత్తిరించి.. సున్నం పూసి.. వక్కలు వేసి ఆహా.. కిల్లీ మస్ట్ అనేట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ పాన్ షాప్ లో ఇలా అబ్బుర పరిచారు. సోమవారం రాత్రి నగరంలోని తుమ్మల గడ్డ సెంటర్ లో మైనారిటీల సమ్మేళనానికి వస్తూ.. రోడ్డు వెంట ఉన్న మదీనా పాన్ షాప్ నకు వెళ్లారు. భాయ్.. ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ.. కౌంటర్ టేబుల్ వద్ద తమలపాకు తీసుకొని స్వయంగా ఓ పాన్ కట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. సంక్షేమ పాలనకు అడ్డు వచ్చే విపక్షాల వారిని నిలువరిద్దామని సందేశం ఇచ్చారు. మంత్రి వెంట మైనారిటీ నాయకులు ఎండీ. ముస్తఫా, మియా భాయ్ తదితరులు ఉన్నారు.

## గార్లకు చెందిన యువకుడు బండారి సంపత్ ఖమ్మంలో ఆత్మహత్య...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండల కేంద్రం పుట్టకోట బజారుకు చెందిన గార్ల ఆటో( కారు) డ్రైవర్ బండారి సంపత్ ఖమ్మంలో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నారు డ్రైవర్ వృత్తిని జీవన ఆధారంగా చేసుకుని నివసిస్తున్న బండారి సంపత్ (నత్తి ) ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు, ఖమ్మం గవర్నమెంట్ ఆసుపత్రి లో సంపత్ మృతదేహం ఉందన్న సమాచారాన్ని గార్ల లోని కుటుంబ సభ్యులకు మిత్రులకు ఖమ్మం లోని మిత్రులు సమాచారం ఇచ్చారని గార్ల లోని మిత్రులు తెలిపారు, బండారి సంపత్ కుమార్ ఆత్మహత్య కు ఆర్థిక ఇబ్బందుల, కుటుంబ కలహాల ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సన్నిహితులు చర్చించుకుంటున్నారు..

# చరిత్ర తిరగ రాస్తాం







- **మళ్లీ భ్రమలు కల్పిస్తున్న కాంగ్రెస్‌ను నిలదీయాలి...ఎంపీ అభ్యర్థి నామ**

**అన్నపురెడ్డిపల్లి, మే 06, కెరటం న్యూస్:** మోసపూరిత హామీలకు గెలిచిన కాంగ్రెస్ కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చురక అంటించి, చరిత్రను తిరగరాయబోతున్నారనిబీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి అన్నపురెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు .మహిళలు హారతులతో ఎదురేగి పూలు చల్లుతూ ,కోలాట నృత్యాలతో నామాకు ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా నామ స్థానిక సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసగించి, అధికారంలోకి వచ్చిందని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలకు భ్రమలు కల్పిస్తూ మోసగించే ప్రయత్నం చేస్తుందని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నామ తెలిపారు. ప్రశ్నించే గొంతుకనైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే తెలంగాణతో పాటు జిల్లా ప్రయోజనాలు కాపాడతానని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడే సత్తా, ధైర్యం ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు . ప్రజల బతుకులను ఆగం చేసిన కాంగ్రెస్ కు ఎందుకు ఓటెయ్యాలని ప్రజలు ప్రశ్నించాలని కోరారు. మళ్లీ భ్రమలు కల్పిస్తూ మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్‌ను ఎండగట్టాలని కోరారు .కెసిఆర్ ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో తాగు, తాగు, కరెంటు విషయాల్లో ప్రజలు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 100 రోజుల్లో రుణమాఫీ, పింఛన్లు ,తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు. ఓట్లు వేసుకునేటప్పుడు ఒక లెక్క ఆ తర్వాత మరో లెక్క చందంగా కాంగ్రెస్ తీరు ఉందని ధ్వజమెత్తారు .నాకు రాజకీయంగా జన్మనిచ్చింది ఖమ్మం జిల్లా ప్రజలతోనే తన జీవితం ముడిపడి ఉందని, వారికి అండగా ఉంటానని చెప్పారు .నీతి, నిబద్ధతతో రాజకీయం చేస్తున్నటువంటి తాను సంపాదించిన సొమ్ములో కొంత తన కన్న బిడ్డలకు పెట్టుకున్నట్లే ప్రజలు కూడా పెట్టుకున్నామని, తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు ప్రజలతో మమేకమై ఉంటున్నానని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎండలు మండి పోతున్నాయని, బిజెపి, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ప్రజల గుండెలు కూడా మండుతున్నాయని పేర్కొన్నారు.ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని చెప్పారు .రెండు సార్లు గెలిపించి పార్లమెంటుకు పంపితే పెద్దఎత్తున కేంద్రంపై పోరాడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని , జిల్లా ప్రయోజనాలు కాపాడానని చెప్పారు. జిల్లాలో ఎనిమిది వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారులు తీసుకు వచ్చానని గుర్తు చేశారు.జిల్లాలో జరిగిన ప్రతి అభివృద్ధి వెనుక తన ముద్ర ఉందని తెలిపారు. ఎంతో అభివృద్ధి చేశాను కాబట్టే పార్లమెంటుకు ఎక్కువ రోజుల హాజరై అధిక ప్రశ్నలడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా జిల్లా కీర్తిని దేశం నలుమూల లా వ్యాపింపజేశానని తెలిపారు.ప్రతి కార్యకర్త తనకు కన్నబిడ్డ లాంటి వాళ్లని , వారిని, కార్యకర్తలను నా కడుపులో పెట్టుకొని కంటికి రెప్పలాకాపాడుకుంటానని నామ స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరావు , తాటి వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

- **నాచేపల్లి, కట్టు కాచారం, రాజేశ్వరపురం గ్రామాల నుంచి హస్తం గూటికి..**





**నేలకొండపల్లి, కెరటం న్యూస్:** మండలంలో బీఆర్ఎస్ కు వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ విధానాలు, నాయకత్వం తీరు నచ్చక పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. సోమవారం రాజేశ్వరపురం నుంచి దండా పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, నాచేపల్లి నుంచి బోయపాటి రాంబాబు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, కట్టు కాచారం నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పాలన నచ్చి.. స్వచ్ఛందంగా అనేకమంది తరలివస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**పార్టీలో చేరిన వారిలో..:** మాజీ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, డైరెక్టర్ మందడి వెంకట రామారావు, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు దొంద కొండలు, నాయకులు తీగలపల్లి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సైదా బాబు, గోగుల శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ఫేర్ వెల్ వేడుక అదుర్స్







**ఖమ్మం, కెరటం న్యూస్:**విజయ ఇంజనీరింగ్ కాలేజి లో ఫేర్వెల్ వేడుక ఘనంగా నిర్వహించారు. స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు కళాశాల నుంచి ఈ సంవత్సరం బయటకి వెళ్ళిపోయే విద్యార్థులకు థర్డ్ ఇయర్ విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, ఇతర హెచ్ ఓ డి లు జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం కళాశాల చైర్మన్ పి.ఉషాకిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల జీవితం ఎంతో విలువైనదని, ఈ నాలుగు సంవత్సరాలు విద్యార్థులు విద్యతో పాటు మంచి అనుభవాలు, జ్ఞాపకాలు, మధుర స్మృతులు తమతో తీసుకు వెళ్తారని ఆశించారు. ఈ కళాశాల తమకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు పొందటానికి కల్పించిన అన్ని విధాలైన సదుపాయాలను విద్యార్థులందరూ సక్రమంగా వినియోగించుకుని ఉంటారని ఆశించారు. జీవితం చాలా విలువైనదని కళాశాల నుంచి వెళ్లిపోయిన తర్వాత ఉద్యోగ సాధనలో ఎక్కడ కూడా వెనుకంజ వేయకుండా, నిరాశ పడకుండా ఉద్యోగ ప్రయత్నాలు చేసి మంచి ఉద్యోగాలు సంపాదించాలనే ఆశించారు. విద్యార్థిని విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ శ్రీమతి విజయలక్ష్మి కళాశాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఫేర్వెల్ వేడుకను నిర్వహించిన జూనియర్ విద్యార్థులను అభినందించారు. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న అందుకు అదేవిధంగా తర్వాత వచ్చే విద్యార్థులు కూడా ఈ సాంప్రదాయాన్ని కంటిన్యూ చేయాలని ఆశించారు. ఇంత కాలము స్నేహపూర్వక వాతావరణంలో, స్నేహితులు లాగా కలసిమెలసి చదువుకొని,ఆడుకొని కళాశాల నుంచి వెడలి పోవటం అనేది కొంత బాధాకరం గా ఉన్న తన జీవిత గమ్యాన్ని చేరటానికి ఇక్కడ నుంచి ఒక మంచి ప్రయత్నం తో మంచి ఉద్యోగం తో బయటికి వెళ్లాలని ఆశించారు. తమకు తన ఫ్యామిలీ మెంబర్స్ కు మరియు కళాశాల కు మంచి పేరు సంపాదించి పెట్టాలని ఆశించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య విద్యార్థులకు శుభములు తెలియజేశారు, విద్యార్థులందరూ తమ జీవితాల్లో మంచిగా సెటిల్ కావాలని ఆశించారు. చివరిగా కళాశాల నుంచి వెడలిపోయె విద్యార్థులు కళాశాలతో తమకున్న అనుబంధాన్ని జూనియర్ విద్యార్థుల ఎడల తమకున్న స్నేహాన్ని, ప్రేమని పంచుకున్నారు. కార్యక్రమాల్లో డీన్ డాక్టర్ శ్రీనివాస రావు, డైరెక్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డాక్టర్ ఆయేషా తరుణం, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ ఫరీద్ బాబా, వివిధ విభాగాల అధిపతులు, స్టాఫ్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మనిషి నామ

- **అభివృద్ధి ప్రదాతకే మా ఓటు : ఓటర్లు**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఎప్పుడూ ప్రజల కోసం పరితపించే నాయకుడు నామ నాగేశ్వరరావు అని, ఆయన గెలిస్తేనే ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కుమారులు నామ పృద్వి తేజ, నామ భవ్య తేజ , నామ సాయిరాం పేర్కొన్నారు. నామ విజయాన్ని కాంక్షిస్తూ వారు సోమవారం ఖమ్మంలోని వీడియోస్ కాలనీ , గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి నామ గురించి వివరించి ఓట్లు అభ్యర్థించగా ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఖచ్చితంగా అభివృద్ధి ప్రదాత నామకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం విశేషం. నామ ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ధారాళంగా మాట్లాడం టీవీ లో చూశామని, ఆయన పనితనం గురించి మాకు బాగా తెలుసని చెప్పారు. నామకే మా ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం గమనార్హం.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు , జిల్లా మైనార్టీ నాయకులు తాజుద్దీన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించండి

- **సిపిఐ నేత బాగం**
- **సిపిఐ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సెక్యులరిజం, ప్రజాస్వామ్య పరిరక్షణకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేసిందని మరోమారు గెలిస్తే మరింత ప్రమాదమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంకు వెళ్లి ఆ పార్టీ నాయకులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలన ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నించింది తప్ప దేశాన్ని అభివృద్ధి చేసింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేళ్లునుముకుని తద్వారా చైతన్యవంతమైన తెలంగాణ సమాజాన్ని కలుషితం చేయాలని భావిస్తుందని హేమంతరావు ఆరోపించారు. పోరాటాలకు నెలవైన ఖమ్మంజిల్లాలో వామపక్షాల -మద్దతుతో కాంగ్రెస్ గెలుపు ఖరారైందని కానీ అత్యధిక మెజార్టీని ఇచ్చి కమ్యూనిస్టుల సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐదేండ్లు అవగాహనతో పనిచేద్దాం: రామసహాయం**

కమ్యూనిస్టులతో నా స్నేహం ఐదేండ్లు కొనసాగుతుందని ఈ బంధాన్ని నిరంతరం కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి తోడ్పాడదామని పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. తాను స్థానికుడినని ఖమ్మంజిల్లా ప్రజల సమస్యలు తనకు తెలుసునని ఎంపిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిజెపి అభ్యర్థి అభివృద్ధి లేదంటున్నారని కానీ బిజెపి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. బిజెపి గెలిస్తే ప్రమాదం తెచ్చిపెట్టుకున్నట్లు అవుతుంది తప్ప అభివృద్ధి జరగదన్నారు. ఇక బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని రాష్ట్రంలో బిఆర్ఎస్కు ఇక స్థానం లేదని ఆయన తెలిపారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, కాంగ్రెస్ నాయకులు స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.